# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సాంఘికశాస్త్రం
# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలను (గ్రేడ్ Points) ను కింది విధంగా మనం గుర్తుంచుకోవాలి.

**పట్టిక - 1 :**

| గ్రేడు | గ్రేడు వ్యాప్తి (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | గ్రేడ్ పాయింట్లు |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 0.5 వరకు | Need Help | 0 |
| "B" గ్రేడు | 0.6 నుండి 1.5 వరకు | Fair | 1 |
| "B+" గ్రేడు | 1.6 నుండి 2.5 వరకు | Good | 2 |
| "A" గ్రేడు | 2.6 నుండి 3.5 వరకు | Excellent | 3 |
| "A+" గ్రేడు | 3.6 నుండి 4.0 వరకు | Out Standing | 4 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల పాయింట్లను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. కొన్ని ఉదాహరణలను ఇప్పుడు చూద్దాం.

**ఉదాహరణ : 1. విద్యాప్రమాణం గ్రేడు నిర్ణయం :** ఒక విద్యాప్రమాణంలో 5 ప్రశ్నలు ఇచ్చినపుడు వాటికి వచ్చిన గ్రేడు A+, B, B+, C, C గా గుర్తించబడ్డాయి. అప్పుడు విద్యాప్రమాణానికి గ్రేడును కింది విధంగా ఇవ్వాలి.

| ప్రశ్న సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | A+ | 4 |
| 2 | B | 1 |
| 3 | B+ | 2 |
| 4 | C | 0 |
| 5 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 7 |

విద్యాప్రమాణం గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$ = $\frac{7}{5} = 1.4$ ("బి" గ్రేడు - (పట్టిక-1 ఆధారంగా)

**గమనిక - 1:** భావనల అవగాహన, పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు కింద ఒకే ప్రశ్న కింద 4 అంశాలను ఇచ్చినచో (ఉదా: 7వ తరగతి మాదిరి ప్రశ్నపత్రంలో I (5), III (8), IV (12, 13) ఆ నాల్గింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు 4 బాగా రాస్తే A+, 3 రాస్తే A, 2 రాస్తే B+, 1 రాస్తే B, ఏమీ రాయకుంటే C).

**గమనిక - 2 :** 7వ ప్రశ్నకు సంబంధించిన ప్రాజెక్టు పని పరీక్ష సమయంలో చేయడానికి ఉద్దేశించినది కాదు. ఆయా పాఠాల బోధనాభ్యసనంలో భాగంగా ఆయా ప్రాజెక్టులను విద్యార్థులచే నిర్వహింపజేసి, వారి ప్రదర్శనను, సంబంధిత గ్రేడును ఉపాధ్యాయులు నమోదు చేసి ఉండాలి. దానినే ఇక్కడ పరిగణనలోకి తీసుకోవాలి.

## ఉదాహరణ - 2 సబ్జెక్టు గ్రేడు నిర్ణయం :

ఒక సబ్జెక్టులో 6 విద్యాప్రమాణాలు ఉన్నపుడు ఒక విద్యార్థికి వరుసగా B, B+, A, A+, C, C, గ్రేడులు వచ్చినపుడు సబ్జెక్టు గ్రేడు కింది విధంగా నిర్ణయించాలి.

| విద్యాప్రమాణాల సంఖ్య | గుర్తించిన గ్రేడు | విలువ (పాయింట్లలో) |
|---|---|---|
| 1 | B | 1 |
| 2 | B+ | 2 |
| 3 | A | 3 |
| 4 | A+ | 4 |
| 5 | C | 0 |
| 6 | C | 0 |
| మొత్తం పాయింట్లు | | 10 |

సబ్జెక్టు గ్రేడు = $\frac{\text{మొత్తం పాయింట్లు}}{\text{విద్యాప్రమాణాల సంఖ్య}} = \frac{10}{6} = 1.66$ = B+ గ్రేడు

**ఉదాహరణ 3 : విద్యార్థి గ్రేడు నిర్ణయం :**

ఒక విద్యార్థికి అన్ని సబ్జెక్టులలో వచ్చిన గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని సబ్జెక్టుల సంఖ్య చేత భాగిస్తే ఆ విద్యార్థి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 4 తరగతి గ్రేడు నిర్ణయం :**

ఒక తరగతిలోని విద్యార్థులందరి గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని విద్యార్థులు సంఖ్య చేత భాగిస్తే ఆ తరగతి గ్రేడు వస్తుంది.

**ఉదాహరణ : 5 పాఠశాల గ్రేడు నిర్ణయం :**

ఒక పాఠశాలలోని తరగతివారీ గ్రేడుల ఆధారంగా వాటి పాయింట్ల మొత్తాన్ని తరగతుల సంఖ్యచేత భాగిస్తే పాఠశాల గ్రేడు వస్తుంది.

## సాంఘికశాస్త్రం - మదింపు పత్రం తయారీకి సూచనలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు యూనిట్ / సంగ్రహణ మూల్యాంకన పత్రాన్ని తయారు చేయడానికి ముందుగా భారత్వ పట్టిక ఈ క్రింది విధంగా రూపొందించుకోవాలి.

ఈ భారత్వ పట్టిక దాదాపుగా అన్ని మదింపు పత్రాలకు సమానంగా ఉండటం సమంజసంగా ఉంటుంది.

## భారత్వ పట్టిక - (యూనిట్ మదింపు పత్రం) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.5 శాతం | 3 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 12.5 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 12.5 శాతం | 1 |
| IV | సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | 12.5 శాతం | 1 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 12.5 శాతం | 1 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 12.5 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **8** |

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక - (సంగ్రహణాత్మక మదింపు) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.0 శాతం | 5 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 7 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 14 శాతం | 2 |
| IV | సామాజిక, సమకాలిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | 21 శాతం | 3 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 14 శాతం | 2 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 7 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **14** |

**ఇతి వృత్తాల భారత్వ పట్టికలు :** తరగతుల వారీగా (6, 7, 8) ఇతివృత్తాల నమూనా భారత్వ పట్టికలు క్రింద ఇవ్వటం జరిగింది.

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 6వ తరగతి

| క్ర.సం | ఇతివృత్తం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూమి - వైవిధ్యం | 3 | 1 | - | 1 | 1 | - | 6 |
| 2 | ఉత్పత్తి, మార్పిడి మరియు జీవనాధారాలు | 1 | - | - | 1 | - | - | 2 |
| 3 | రాజకీయ వ్యవస్థలు మరియు పరిపాలన | 1 | - | 1 | 1 | 1 | 1 | 5 |
| 4 | సామాజిక వ్యవస్థీకరణ - అసమానతలు | - | - | 1 | - | - | - | 1 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **3** | **2** | **1** | **14** |

## సంగ్రహణాత్మక మదింపు - 2 - 7వ తరగతి

| క్ర.సం | ఇతివృత్తం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూమి - వైవిధ్యం | 2 | - | - | 1 | 2 | - | 5 |
| 2 | ఉత్పత్తి, మార్పిడి మరియు జీవనాధారాలు | 1 | 1 | 1 | 1 | - | 1 | 5 |
| 3 | రాజకీయ వ్యవస్థలు మరియు పరిపాలన | 2 | - | 1 | 1 | - | - | 4 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **3** | **2** | **1** | **14** |

## సంగ్రహణాత్మక మదింపు - 2-8వ తరగతి

| క్ర.సం | విభాగం పేరు | వి.ప్ర-1 | వి.ప్ర-2 | వి.ప్ర-3 | వి.ప్ర-4 | వి.ప్ర-5 | వి.ప్ర-6 | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | భూగోళశాస్త్రం | 1 | - | 1 | 2 | 1 | 1 | 6 |
| 2 | చరిత్ర | 2 | - | - | - | 1 | - | 3 |
| 3 | పౌరశాస్త్రం | 1 | 1 | - | 1 | - | - | 3 |
| 4 | అర్థశాస్త్రం | 1 | - | 1 | - | - | - | 2 |
| | **మొత్తం** | **5** | **1** | **2** | **2** | **3** | **1** | **14** |

## విద్యా ప్రమాణాల ఆధారంగా మదింపు పత్రం తయారీ - సూచనలు

సాంఘికశాస్త్రంలో 6 విద్యా ప్రమాణాలను నిర్దేశించుకోవటం జరిగింది. వాటిని దృష్టిలో ఉంచుకొని తగినన్ని ప్రశ్నలను ఈ క్రింద తెలిపిన విధంగా రూపొందించుకోవాల్సి ఉంటుంది.

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 1 | భావనల అవగాహన | • ముఖ్య భావనలు<br>• పోలికలు, సంబంధాలు<br>• భేదాలు చెప్పడం<br>• వర్గీకరించడం<br>• వివరించడం<br>• ఉదాహరణలివ్వడం<br>• కారణాలు చెప్పడం<br>• ప్రాముఖ్యతను గుర్తించడం మొదలగునవి |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. (సాధ్యమైనంత వరకు పాఠ్యపుస్తకంలోని Case Study సంఘటన / సన్నివేశంలను ఎంచుకోవాలి.) | • Case Study ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.<br>• సమాచారం ఆధారంగా వ్యాఖ్యానించడం<br>• ఒక అంశంపై సొంత అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం.<br>• చదివి తెలుసుకోవడం.<br>• జరిగిన దానిని వర్ణించి చెప్పడం<br>• విచక్షణ చూపడం<br>• క్రమానుగత మార్పులను పరిశీలించడం.<br>• ఆధారాలు, సాక్ష్యాల ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవడం.<br>• నిత్యజీవితంలో వినియోగాన్ని తెలపడం<br>• ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.<br>• సమగ్ర అవగాహనకు రావడం |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 3 | సమాచార నైపుణ్యాలు (విద్యార్థులచే ఏదైనా ఒక ప్రాజెక్టు పనిని ముందుగానే నిర్వహింపజేసి ఉండాలి. దానికి సంబంధించిన గ్రేడును నమోదు చేయాలి.<br>సమాచారాన్ని సేకరించి పట్టికలు, జాబితాలలో నమోదు చేయడం, ఇచ్చిన పట్టికను / సమాచారాన్ని విశ్లేషించి ప్రశ్నలకు జవాబులివ్వడం వంటివి కూడా ఇవ్వవచ్చు). | • సర్వేలు, ఇంటర్వ్యూలు మొదలైన వాని ద్వారా సమాచారాన్ని సేకరించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించడం.<br>• సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడం.<br>• సందర్శనల నివేదికలను రూపొందించడం.<br>• సేకరించిన సమాచారం ఆధారంగా పరిస్థితులను అవగాహన చేసుకుని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.<br>• పట్టికలు, జాబితాలు రూపొందించడం.<br>• నమూనాలు, పాటలు, నాణేలు, చిత్రాలు మొదలైన వానిని సేకరించడం.<br>• ప్రముఖ వ్యక్తుల గురించి సేకరించిన సమాచారం ఆధారంగా జీవిత చరిత్రలు తయారు చేయడం. |
| 4 | సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. | • సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన<br>• ప్రభావాన్ని గుర్తించడం<br>• నిర్ధారణకు రావడం.<br>• ప్రశ్నించే విధానం<br>• సంబంధాలు గుర్తించడం.<br>• కారణాలను తెలుసుకోవడం, గుర్తించడం.<br>• అభిలషణీయ విలువలను ఆచరించడం.<br>• హేతుబద్ధమైన వాదనలు చేయగలగడం. |
| 5 | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | • పటాన్ని గీయడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో గుర్తించడం<br>• చిత్రాలను అవగాహన చేసుకోవడం.<br>• చిత్తు పటాలు గీయడం.<br>• వాస్తవ దూరం పటంలో దూరం పట్ల అవగాహన |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 6 | ప్రశంస మరియు సున్నితత్వం | • విలువలను, ఆదర్శాలను పాటించడం.<br>• మానవత్వాన్ని చూపడం.<br>• సాంప్రదాయాలను గౌరవించడం.<br>• భారతీయ ఔన్నత్యానికి గర్వించడం.<br>• కళలు, సంస్కృతులలోని వైవిధ్యాన్ని ప్రశంసించడం.<br>• మంచి సాహిత్యాన్ని ఆస్వాదించడం.<br>• సామాజిక ఆస్తులను, కట్టడాలను పరిరక్షించడం.<br>• ప్రశంస, అభినందన వ్యక్తపరచడం. |